క్లుప్తంగా

రాజీతో కేసులు పెండింగ్ పరిష్కారమయ్యేలా చూడండి

న్యాయవాదులతో 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి మాలతి



తెనాలిరూరల్: రాజీ అయ్యే అవకాశం ఉన్న కేసులన్నీ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ అయ్యేలా చూడాలని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.మాలతి న్యాయవాదులను కోరారు. ఫిబ్రవరి 11వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్న నేపథ్యంలో న్యాయవాదులతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. సివిల్, క్రిమినల్, రోడ్డు ప్రమాదాలు, ప్రి లిటిగేషన్ వంటి కేసులన్నీ పరిష్కారమయ్యేలా కక్షిదారులతో మాట్లాడాలని సూచించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మందలపు వేణుగోపాల రావు, హరిదాసు గౌరీశంకర్, ఈసీ మెంబర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు డీఎస్పీ అభినందన



కోచ్ నాగరాజుకు సర్టిఫికెట్ అందజేస్తున్న డీఎస్పీ స్రవంతిరాయ్

తెనాలిఅర్బన్: తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు విజయనగరంలో జరిగిన నేషనల్ రిఫరీ, బ్లాక్ బెల్ట్ పోటీలలో తెనాలిలోని యూనిక్ తైక్వాండో అకాడమీ క్రీడాకారులు కంభం వినయ్ రిఫరీగా, జొటోత్ మునీ నాయక్ 2వ డాన్ బ్లాక్ బెల్ట్ సాధించినట్లు కోచ్ బట్టు నాగరాజు తెలిపారు. వీరిని మంగళవారం తెనాలిలో డీఎస్పీ డాక్టర్ స్రవంతిరాయ్ అభినందించి, సర్టిఫికెట్‌లు అందజేశారు.

బీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బట్టు వెంకయ్య



తెనాలి: బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తెనాలికి చెందిన బట్టు వెంకయ్య వరుసగా 12వ సారి నియమితులయ్యారు. ఆయన చుండూరు మండలం, వేటపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంటుగా పనిచేస్తున్నారు. 2000 నుంచి 2002 వరకు బీటీఏ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా, 11సార్లు ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఫ్యాప్టో, జేఏసీ సమావేశాల్లో బహుజన వాణిని వినిపిస్తానని, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. వెంకయ్య నియామకం పట్ల పలువురు ఉపాధ్యాయులు, దళిత, బహుజన, ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తంచేశారు.

ప్రకృతి వ్యవసాయంపై సమీక్ష



మండలంలో ప్రకృతి వ్యవసాయంపై సమీక్ష

కొల్లిపర: మండలంలోని తూములూరు గ్రామం పాలకేంద్ర కమిటీ సమావేశ హాలులో మంగళవారం ప్రకృతి వ్యవసాయ రైట్ షాప్, సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రతినిధి వెంకట్రావు, జిల్లా ప్రాజెక్టు అధికారి రాజకుమారి, జానకమ్మలు కొల్లిపర మండలంలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయం పనితీరును సమీక్షించారు. 2027 సంవత్సరం వరకు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి రైతు వద్దకు తీసుకెళ్లటానికి ఎలాంటి కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలనే అంశాన్ని చర్చించారు. గ్రామస్థాయి సిబ్బందితో చర్చించి ప్రణాళికల రూపకల్పన చేశారు. సమావేశంలో తెనాలి డివిజన్ ప్రతినిధి సతీష్ నాయుడు, ఏఏబీ మెంబర్ గొట్టిముక్కల శ్రీధర్, కొల్లిపర గురు కృష్ణమూర్తి, కొల్లిపర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, జిల్లాస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తెనాలిరూరల్: గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం, సేకరించిన వివరాలిలా ఉన్నాయి. పట్టణ చినరావూరుకు చెందిన పుట్టి గోపిచంద్ (47) డిసెంబర్20వ తేదీన తలు తీవ్ర గాయమైంది. ప్రమాదవశాత్తు పడగా గాయమైందా లేక ఎవరైనా దాడి చేశారన్న విషయంపై స్పష్టత లేదు. అదే నెల 22వ తేదీన అతని తండ్రి పుల్లారావు తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించగా, మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు పంపించారు. అక్కడ చికిత్స పొందుతూ గోపిచంద్ మంగళవారం మృతి చెందాడు. తన కుమారుడిపై హత్యాయత్నం జరిగి ఉండొచ్చన్న అనుమానం వ్యక్తం చేస్తూ అదే రోజున తెనాలి వైద్యశాలలో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.గోపిచంద్ అన్నదమ్ములు, కుటుంబసభ్యుల మధ్య ఆస్తి వివాదాలున్నాయి. దీనిపై కోర్టుల్లోనూ పలు కేసులు నడుస్తున్నట్టు తెలిసింది. గోపిచంద్ ప్రమాదవశాత్తు గాయపడినట్టు తమ ప్రాథమిక విచారణలో వెల్లడైనట్టు పోలీసులు తెలిపారు.

రూ.1600 కోట్లతో తెనాలి నియోజవర్గంలో సంక్షేమం

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- 27వ వార్డులో ముగిసిన గడప గడపకు మన ప్రభుత్వం



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలిఅర్బన్: గతంలో ఎన్నడు లేని విధంగా తెనాలి నియోజకవర్గంలో మూడున్నర సంవత్సరాలలో రూ.1600 కోట్ల సంక్షేమాన్ని అందించినట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 27వ వార్డు చెంచుపేటలోని పద్మావతి కళ్యాణ మండపం నుంచి మంగళవారం ఉదయం ప్రారంభించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావి ప్రశాంతి, 27వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు రావి రాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని తెలియజేసి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఎవరికైనా అనుకోకుండా ఫలాలు అగిపోతే వాటిని కూడా గ్రీవెన్స్ ద్వారా పరిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన కొనసాగుతుందనటానికి ఇదే నిదర్శనమని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా గడప గడపకు వచ్చామని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా నిత్యం ప్రజలలో ఉంటూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియయజేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యను పరిష్కరించి మరలా వారి ముందుకు వస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ దుబాయ్ బాబు, యాతాటి అనీల్, షేక్ ఇస్మాయేలు, కొమరబత్తిని జయపాల్, కో-ఆప్షన్ సభ్యుడు పెచ్చింగ్ సుభానీ, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, 27 వార్డు నాయకులు కన్నె నరేష్, వెలగ శ్రీను, మాదల భానుప్రసాద్, కోగంటి మల్లిబాబు, కోగంటి బాబ్జి, రావి శ్రీనివాసరావు, కోగంటి ఆషు, వైఎస్సార్‌సీపీ నాయకులు కఠారి హరీష్, బూరెల దుర్గ, రెడ్డి రమణమ్మ, సయ్యద్ దౌలత్, అడుసుమల్లి శ్రీనివాసరావు, షేక్ గఫూర్, అక్కిదాసు కిరణ్ కుమార్, కళహస్తి భవాని, మేకల రవి, బొల్లినేని బుజ్జి, సిరికృష్ణ పాల్గొన్నారు.

నేడు 36వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

తెనాలిఅర్బన్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం ఉదయం 7గంటలకు 36వ వార్డు గంగానమ్మపేటలోని డాక్టర్ మస్తానమ్మ హస్పటల్ నుంచి ప్రారంభం అవుతుందని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ నేతృత్వంలో జరిగే కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

అంటువ్యాధులపై అవగాహన కల్పించండి

జిల్లా మలేరియా అధికారి టీఎంకే సుబ్బరాయణం



మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి టీఎంకే సుబ్బరాయణం

తెనాలిఅర్బన్: అంటు వ్యాధులపై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి టీఎంకే సుబ్బరాయణం సూచించారు. తెనాలిలోని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో మంగళవారం అంటువ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వ్యాప్తి పెరిగి అవి కుట్టటం వల్ల మలేరియా, డెంగూ, చికెన్ గున్యా, బోధకాలు, మెదడు వాపు వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒకరు శుక్రవారాన్ని డ్రైడేగా పాటించాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి వ్యాధులపై అందరికీ అవగాహన కల్పించటంతో పాటు తీవ్ర జ్వరంతో బాధపడే వారిని గుర్తించి వారికి మలేరియా పరీక్షలు చేయాలని సూచించారు. అలాగే అలాంటి వారికి అవసరమైన మందులను పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ మలేరియా అధికారులు డి.రాజు నాయక్, వి.పున్నారెడ్డి, సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ నరసయ్య, వార్డు హెల్త్ సెక్రటరీలు, ఎఎన్ఎంలు, ల్యాబ్ టెక్నిషియన్‌లు, ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

12,13న పౌరాణిక నాటిక సన్నివేశాల పోటీలు

తూములూరు(కొల్లిపర): శ్రీసీతారామాంజనేయ నాట్యకళామండలి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈనెల 12, 13 వ తేదీలలో తూములూరు గ్రామంలో మర్రెడ్డి సుబ్బారెడ్డి ట్రస్ట్ కాళ్యాణమండపంలో పౌరాణిక నాటిక సన్ని వేశాల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు కొల్లి బసివిరెడ్డి తెలిపారు. ఈ పోటీలల్లో ప్రథమ బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20 వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు, ఉత్తమ నటుడు,ఉత్తమ నటి, ఉత్తమ సంగీతము కు వేయ్యి రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. కావున ఆస్తకి ఉన్న ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొండా శివారెడ్డి, కొల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కొల్లి కిషోర్‌రెడ్డి,అవుతు సంజీవరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రంగస్థల కళాకారుడు సుబ్బారావుకు సన్మానం



సుబ్బారావును సన్మానిస్తున్న నాగభూషణం, మల్లిఖార్జునరావు

తెనాలిఅర్బన్: నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెమ్మసాని థియేటర్‌లో మంగళవారం వరకట్నం చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. బుధవారం శ్రీనాథ కవి సార్వభౌముడు చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ప్రముఖ సాంఘిక నాటక, రంగస్థల కళాకారుడు తాడికొండ సుబ్బారావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మైనేని నాగభూషణం, వేములపల్లి మల్లిఖార్జునరావు, భట్టిప్రోలు రామమోహన రావు, అంకిశెట్టి కృష్ణమూర్తి, బోడపాటి మల్లిఖార్జునరావు, పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, దేవరపల్లి భవాని, ఎన్‌టీఆర్ జగన్, ముప్పనేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, సోమవరపు సాంబశివరావు, కె.వి.సుబ్రమణ్యం, పాలడుగు శ్రీనివాసరావు, నల్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్యాషియర్‌పై దాడి

తెనాలిరూరల్: బార్ అండ్ రెస్టారెంట్ క్యాషియర్‌పై ముగ్గురు యువకులు దాడి చేసి గాయపర్చారు. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణ శాలిపేటలోని సాయి బాలాజీ బార్ అండ్ రెస్టారెంట్‌కు సోమవారం రాత్రి ముగ్గురు యువకులు వచ్చారు. బార్ యజమాని ఫోన్ నంబరు కావాలంటూ క్యాషియర్ వాకా దుర్గా ప్రసాద్‌ను అడిగి అతనిపై దాడి చేశారు. బాధితుడు పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి పోలీసులు నిందితులను బండి ప్రేమ్‌కుమార్, ఖాజా, వీరి స్నేహితుడు మరో యువకుడిగా గుర్తించారు.

సంక్రాంతి సంబరాలతో మానసిక ఉల్లాసం



పాఠశాల ఆవరణలో ముగ్గులు వేస్తున్న బాలబాలికలు

మున్నంగి(కొల్లిపర): సంక్రాంతి సంబరాలు పిల్లల్లో మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని ప్రధానోపాధ్యాయని వంగా దీపలత అన్నారు. మంగళవారం మండలంలోని మున్నంగి గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల(ఆర్)లో ముందస్తు సంక్రాంతి సంబరాలు విద్యార్థుల చేత నిర్వహించి, సాంప్రదాయలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి బాలబాలికలకు భోగిపళ్లు పోశారు.పాఠశాల ఆవరణలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.పోటీలల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.తొలుత విద్యార్థిని, విద్యార్థులు భోగిమంటలు వేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మున్నంగి సామ్రాజ్యం పాల్గొన్నారు.

చందోలులో ఘనంగా హరిద్రశృంగార్చన

పిట్టలవానిపాలెం: మండలంలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి దేవాలయంలో మంగళవారం 39వ వారం హరిద్ర శృంగార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ జి.నరసింహమూర్తి మాట్లాడుతూ.. బగళాముఖి అమ్మవారి దేవాలయంలో ప్రతి మంగళవారం వివాహం కాని ఆడ పిల్లలకు శ్రీఘ్రంగా వివాహం జరుగాలని ప్రత్యేకంగా హరిద్ర శృంగార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం మహా గౌరీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డి, ఆలయ వంశ పారంపర్య అర్చకులు కుంచల బళ్ళారెడ్డి, నరసారెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

చలి పంజా..



భట్టిప్రోలు: చలి చంపేస్తోంది. రోజు రోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలకు తోడు ఎముకల కొరికే చలిగాలులకు ప్రజలు గజగజా వణికిపోతున్నారు. వృద్ధులు, పిల్లలు సూర్యుడి వేడి కిరణాలు తాకే వరకు బయటకు రాలేని పరిస్థితి. ప్రస్తుతం చలిగాలల నుంచి తిప్పించుకునేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. సీజనల్ వ్యాధుల భయం ఒక వైపు అయితే.. ప్రధానంగా ఊపిరి తిత్తుల వ్యాధిగ్రస్తులు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు మంచులో తిరగకూడదని సూచిస్తున్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తున్నారు.

పాటించాల్సిన జాగ్రత్తలు

- ఏడాది లోపు పిల్లలకు చలి గాలి తగలకుండా చూడాలి.
- నెలల పిల్లలు తల్లి పొత్తిళ్లల్లో ఎక్కువ సమయం ఉండేలా చూసుకోవాలి.
- ప్రయాణాల్లో చిన్న పిల్లల శరీరాన్ని పూర్తిగా మందమైన వస్త్రాలతో కప్పాలి.
- ఆస్తమా రోగులు.. ఆయాసం రాకుండా ముందే మందులు వేసుకోవాలి.
- అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఉదయం వాకింగ్‌కు వెళ్లే వారు స్వెట్టర్లు, షూతో పాటు చేతులకు గ్లౌజులు తప్పనిసరిగా ధరించాలి.
- ప్రతి రోజు వ్యాయామం చేయాలి. దీంతో శరీరంలో ఉష్ణోగ్రత పెరుగుతుంది. చమట బయటకు వచ్చి చర్మం పొడి బారకుండా ఉంటుంది.
- విటమిన్-సీ లభించే పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు ఆహారంగా తీసుకోవాలి. వాటి వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

శ్రీరామ నామక్షేత్రంలో గీతాజ్ఞాన కర్పూర యజ్ఞం

అద్దేపల్లి(భట్టిప్రోలు): భట్టిప్రోలు పంచాయతీ అద్దేపల్లిలోని శ్రీ రామ నామక్షేత్రంలో మంగళవారం గీతాజ్ఞాన కర్పూర యజ్ఞం వైభవంగా జరిగింది. పూజా కార్యక్రమాలలో తేలప్రోలు శ్రీనివాసరావు, లావణ్య దంపతులు పాల్గొన్నారు. శ్రీ సీతారామాంజనేయ భజన మండలి ఆర్గనైజర్ గుడిపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అర్ధ ఏకాహం సాయంత్రం 6 నుంచి ప్రారంభమై.. బుధవారం ఉదయం 6 గంటల వరకు జరిగింది.

మృతుల కుటుంబాలకు.. ఎంపీ ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ రాధాకృష్ణమూర్తి

రేపల్లె రూరల్: మండలంలోని మేజర్ పంచాయతీ పేటేరులో అనారోగ్యం, ఇతర కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలకు ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు ప్రకటించిన ఆర్థిక సాయాన్ని స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం అందజేశారు. ఆంజనేయస్వామి కాలనీకి చెందిన పడవల చిరంజీవి వెంకట సాయి(10) బ్రెయిన్ క్యాన్సర్‌తో, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పేటేరులో గోడ కూలి అంబేడ్కర్ అనే వ్యక్తి, 2వ వార్డులోని ఆరేపల్లి గోపి అనే వ్యక్తి క్యాన్సర్‌తో మృతి చెందారు. మృతుల కుటుంబాలకు రూ.10వేలు చొప్పున నగదును అందించారు. భవిష్యత్‌లోనూ ఆయా కుటుంబాలకు అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమాలలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, లీగల్ సెల్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు అల్లంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ రావు లక్ష్మీ ప్రభాకర్, పంచాయతీ ఇన్‌చార్జ్ కనపర్తి రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.25వేలు వితరణ

రేపల్లె రూరల్: పేటేరు గ్రామంలో నిర్మిస్తున్న ఓంకారం గుడికి రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు ప్రకటించిన రూ.25వేలు నగదును మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు వైఎస్సార్ సీపీ నాయకులు అందజేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, అల్లంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రేస్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎంపిక



గ్రేస్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం

కర్లపాలెం: గ్రేస్ పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడిగా పెదగొల్లపాలెం పాస్టర్ ఏసు రత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కర్లపాలెం పంచాయతీ రాజీవ్‌నగర్ కాలనీలోని క్రైస్తవ ప్రార్థన మందిరంలో మంగళవారం పాస్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కర్లపాలెం మండల గ్రేస్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బిషప్ డానియేల్, ప్రధాన కార్యదర్శిగా ప్రసంగి, ఉపాధ్యక్షుడిగా జక్రయ్య, ట్రెజరర్‌గా కార్యవర్గ సభ్యులుగా స్టీఫెన్ , ఏసుబాబు, కృపావరం, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఏసురత్నం మాట్లాడుతూ ఫెలోషిప్ సభ్యుల సంక్షేమానికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు గిరిబాబు, శ్యామ్యూల్, కృపావరం తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి సంక్రాంతి సంబరాలు



కొల్లిపర: శ్రీకళా నిలయం ఆధ్వర్యంలో స్థానిక అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 14 నుంచి 16వ తారీకు వరకు గాదె సుబ్బారెడ్డి కళావేదికపై సంక్రాంతి సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తున్నట్లు శ్రీకళా నిలయం అధ్యక్షులు జొన్నల అమ్మిరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీకళా నిలయం కార్యాలయం లో కార్యక్రమాల పాంప్లెట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ 14న సాయంత్రం 7గంటలకు పాడాలని ఉంది, శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరు వారి చేత ప్రేమతో నాన్న నాటిక, 15న ఉదయం 10 గంటలకు మండలస్థాయి మహిళలకు ముగ్గుల పోటీలు, సాయంత్రం 6.30 కి చైతన్య కళాభారతి, కరీంనగర్ వారి చేత చీకటి పువ్వు నాటిక, 8 గంటలకు సభా కార్యక్రమం, 8.30కి 2021-22 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు గుదిబండి కృష్ణారెడ్డి స్మారక ప్రతిభా పురస్కారం, 9 గంటలకు కుమారి తేజస్వి ప్రఖ్య బృందం తెనాలి వారిచే కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన 16న సాయంత్రం మల్లాది క్రియేషన్స్ హైదరాబాద్ వారిచే అమెరికా అల్లుడు హాస్యనాటిక, రంగవల్లి విజేతలకు బహుమతి ప్రదానం, అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారిచే వెండి అంచులు నాటిక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గుదిబండి మహేశ్వరరెడ్డి, ఉపాధ్యాక్షులు ఆరిమండ పెదనాగిరెడ్డి, సహాయ కార్యదర్శి అన్నవరపు రమేష్ , కార్యవర్గ సభ్యులు ఆరిమండ శివశంకరరెడ్డి , భీమవరపు శివకోటిరెడ్డి, జొన్న శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి తెప్పోత్సవ ఏర్పాట్లపై సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న డీఎస్పీ, ఆలయ ఈవో

తెనాలి: సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆరోజు పట్టణంలోని నిజాంపట్నం కాల్వపై నిర్వహించాల్సిన వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీపద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వర స్వామివారి తెప్పోత్సవ ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. డీఎస్పీ డాక్టర్ కె.స్రవంతిరాయ్, ఆలయ సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడు వివిధ విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యుత్‌శాఖల అధికారులతో 15వ తేదీన సాయంత్రం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు జరిగే తెప్పోత్సవం నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. వైకుంఠపురం ఆలయం నుంచి విజయవాడ రోడ్డులోని డీఎస్పీ కార్యాలయం వరకు తెప్పోత్సవం ఘనంగా జరిగేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. వివిధ విభాగాల అధికారులు, సీఐలు కె.చంద్రశేఖర్, వెంకట్రావు, శ్రీనివాసులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేత

తెనాలిటౌన్: గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించేందుకు సహకరించాలని ఆశ కార్యకర్తలకు ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు సూచించారు. ఇటీవల ప్రభుత్వంచే నియమించబడిన ఆశ కార్యకర్తలకు మంగళవారం కొలకలూరులోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలను ఎంపీపీ శ్రీనివాసరావు, ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్.వి.సుబ్బారావులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు మంచిగా వైద్యసేవలు అందించి ప్రభుత్వానికి పేరు తీసుకురావాలన్నారు. డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ వివాదాలకు తావులేకుండా గ్రామాల్లో ఆరోగ్య సిబ్బందితో కలిసి ఆశ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. నూతనంగా నియమితులైన మేకా భారతి (సోమ సుందర పాలెం), టి.సుబ్బలక్ష్మి (ఖాజీపేట), జి.శ్రీదేవి (నందివెలుగు)లకు నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్.వి.లక్ష్మీప్రసన్న, ఎంపీపిహెచ్ఇవో నాగరాజు, ఎంపీహెచ్ఎస్ శ్రీనివాసరావు, యుడీసీ నరసింహారావు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ శేషగిరిరావు, జడ్పీటీసీ ఉమాప్రణతి

తెనాలిటౌన్: అంబేడ్కర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే సంకల్పంతో జైభీమ్ ఫెడరేషన్ పనిచేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. జై భీమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గాంధీచౌక్‌లోని హోటల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, తెనాలి జెడ్పీటీసీ పిల్లి ఉమాప్రణతి, జై భీమ్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కఠెవరపు దేవయ్య, ప్రెసిడెంట్ బేతాళ భూషణంలు ఆవిష్కరించారు. సభకు ఫెడరేసన్ సలహాదారుడు డాక్టర్ కె.అబ్రహం లింకన్ అధ్యక్షత వహించారు.

సభలో ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం పనిచేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు.. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ దళిత సంఘాలు, వివిధ ఆర్గనైజేషన్స్ ద్వారా సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తితో జైభీమ్ ఫెడరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. ఉత్తర భారతదేశంలో జై భీమ్ అనే నినాదం ఎక్కువగా వినిపిస్తుందని, ఆ నినాదం దక్షిణ భారతందేశంలో కూడా పాపులర్ అయినట్లు తెలిపారు. అంబేడ్కర్ భావజాలాలను చదివి సమాజానికి తెలియజేయాలని కోరారు.

ప్రస్తుత సమాజంలో జైభీమ్ అనే నినాదం చేసిన వారికే ఓట్లు పడతాయని పేర్కొన్నారు. గ్రంథాలయ పరిషత్ చైర్మన్ శేషగిరిరావు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచన సరళితో ముందుకు నడవాలని రాజ్యాంగ విలువలను సమాజానికి తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్ ఆలోచన విధానాలను పాటిస్తూ అనేకమైన సంస్కరణలకు రాష్ట్రంలో శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జై భీమ్ ఫెడరేషన్ సభ్యులను అభినందించారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దేవయ్య మాట్లాడుతూ రెండేళ్ళ నుంచి ఫెడరేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు వేముల మహేష్, కొత్తపల్లి రామారావు, అక్కిదాసు కిరణ్‌కుమార్, తమనం భూషణం, గుంటూరు అనిల్‌కుమార్, ఐనంపూడి విజయ్, కనపర్తి రజని, కాకి దేవసహాయం, చిలకా సుమతీ, నల్లూరి సుమతీ, ఎంపీటీసీ సభ్యురాలు పేరం అరుణ, కఠెవరపు గోవా కుమారి, గొరికపూడి బాలరాజు, పినపాటి అనిల్, అంబేడ్కర్ సేవా ట్రస్ట్ సభ్యులు, జైభీమ్ ఫెడరేషన్ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

తైక్వాండోలో మెరిసిన విద్యార్థులకు అభినందన



పతకాలు సాధించిన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

పిట్టలవానిపాలెం: మండలంలోని అల్లూరు మంతెన సత్యనారాయణరాజు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో నాలుగు పతకాలు సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కె.వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వీవీ కృష్ణారావు పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబరు 24, 25వ తేదీల్లో ఒంగోలులో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో విద్యార్థులు డి.భాను ప్రకాష్‌రెడ్డి, ఎ.లక్ష్మణ్ నాగవర్ధన్‌రెడ్డి బంగారు పతకాలు సాధించగా.. ఎం.వెంకట సత్యకారుణ్య, యు.సాయిశ్రీ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. విద్యాకమిటీ చైర్మన్ చీరాల సునీత, లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ట్రస్టు బోర్డు చైర్మన్ వాలి వెంకటశివారెడ్డి, సర్పంచులు మంతెన గంగరాజు, ఉప్పు చెంచులక్ష్మి, మాజీ సర్పంచ్ బడుగు ప్రకాశరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.